క్లుప్తంగా

వరి విత్తనాల పంపిణీ ప్రారంభం


శంకరం ఆర్బీకేలో వరి విత్తనాలు అందజేస్తున్న దృశ్యం

మాడుగుల రూరల్: శంకరం రైతు భరోసా కేంద్రంలో సోమవారం ఖరీఫ్ వరి విత్తనాలు పంపిణీ ప్రారంభించారు. సర్పంచ్ శోలం రమేశ్ ఆధ్వర్యంలో ఎం. కోడూరు పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేశ్ వీటిని రైతులకు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టరు చొక్కాకుల సత్యం, వీహెచ్ఏ పరువాడ దేవి పాల్గొన్నారు.

దౌర్జన్యంగా నా భూమి రిజిస్ట్రేషన్

గిరిజన మహిళ పోడెల వెంకటరత్నం ఫిర్యాదు


ఫిర్యాదు పత్రంతో గిరిజన మహిళ

దేవరాపల్లి: దేవరాపల్లికి చెందిన కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు మోసగించి తన భూమిని వేరొక వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయించారని వాలాబుకు చెందిన గిరిజన వృద్ధురాలు పోడెల వెంకటరత్నం సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. తన పేరిట ఖాతా నెంబర్ 7518లోని 8.14 ఎకరాలు భూమి ఉందని, తన కుమారుడు, మనమడు ఊర్లో లేని సమయం చూసి తనతో దౌర్జన్యంగా సంతకాలు చేయించి నర్సీపట్నానికి చెందిన జి. సతీష్‌వర్మ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వాపోయింది. వారికి అనుకూలమైన వ్యక్తులతో సంతకాలు చేయించుకుని డాక్యుమెంట్లు సృష్టించారని ఫిర్యాదులో పేర్కొంది. సతీష్ వర్మ పేరిట భూమి ఆన్‌లైన్, పాస్ పుస్తకాలు, వన్‌బి తదితర ధ్రువ పత్రాలను జారీ చేయవద్దని ఆమె కోరింది.

విద్యుత్ సబ్ స్టేషన్-2 నిర్మించాలని వినతి


కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంతో ప్రతినిధులు

చోడవరం రూరల్: విద్యుత్ వాడకం విపరీతంగా పెరిగిన దృష్ట్యా చోడవరంలో విద్యుత్ సబ్‌స్టేషన్-2 నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఏపీ రైతు కూలీ సంఘం ప్రతినిధులు కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహనరావు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టరు కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టికి వినతి పత్రం అందజేశారు. 28 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన చోడవరం సబ్ స్టేషన్ ద్వారా చోడవరం పట్టణంతోపాటు శివారు ప్రాంతాలు, సమీప లక్ష్మీపురం, నర్సయ్యపేట, అంకుపాలెం, గాం. దీగ్రామం, గౌరీపట్నం పంచాయతీలకు విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. ఇన్నేళ్లలో కనెక్షన్లు ఇబ్బడిముబ్బడిగా పెరిగి, విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. లోవోల్టేజీ, తరచూ విద్యుత్ సరఫరా ట్రిప్ కావడం వంటి సమస్యల నేపథ్యంలో నర్సయ్యపేట సర్వే నంబరు 298లో 0.50 సెంట్లు స్థలంలో ప్రతిపాదించిన రెండో సబ్ స్టేషన్ ఏర్పాటు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘ ఉపాధ్యక్షుడు పైలా రమేష్, జిల్లా కమిటీ సభ్యుడు మరిసా నాయుడు, ఎస్‌వైఎస్ జిల్లా నాయకుడు ఎస్.భాస్కర్ పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ

దేవరాపల్లి: వైఎస్సార్ క్రాంతి పథం (వెలుగు) ఆధ్వర్యంలో సోమవారం కొత్తపెంటలో రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏపీఎం ఎస్. ప్రభాకర్ ఆధ్వర్యంలో ర్యాలీలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ రొంగలి వెంకటరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఇద్దరికి మించి ప్రయాణించొద్దని, నిదానమే ప్రధానం, అతి వేగం ప్రమాదకరం, లైసెన్స్ లేకుండా, మద్యం సేవించి, సెల్‌ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని నినాదాలు చేశారు. ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి. సంతోష్ నళిని, ఏపీవో డి. చంద్రకళ, గొర్లె కొండలరావు, మజ్జి రాజు పాల్గొన్నారు.

ఒక్క రోజులో వేలాది సమస్యల పరిష్కారం

- జగనన్న సురక్ష సద్వినియోగించుకోండి: విప్ ధర్మశ్రీ


గొలుగొండ: లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న జెడ్పీటీసీ


దొండపూడి గ్రామ సభలో ధ్రువపత్రాలు అందిస్తున్న విప్ ధర్మశ్రీ


టి.అర్జాపురంలో అక్కడికక్కడే ప్రింట్ తీసి ఇస్తున్న సచివాలయ సిబ్బంది


లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్, ఆర్డీవో జయరాం


దేవరాపల్లి: కొత్తపెంటలో ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎంపీపీ రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం


చొడువాడలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అనురాధ

రావికమతం: జగనన్న సురక్ష ద్వారా గ్రామాల్లో వేలాది సమస్యలు ఒక రోజులో పరిష్కారమవుతున్నాయని, పార్టీలకతీతంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్ ధర్మశ్రీ అన్నారు. సోమవారం దొండపూడి జగనన్న సురక్ష గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఎవరికీ ఏం కావాలన్నా, అన్ని శాఖల అధికారులను ఇక్కడికే రప్పించి ఉచితంగా ఇవ్వడం దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు. ఏళ్ల తరబడి పరిష్కారం కానివారికి ఇప్పుడు రేషన్ కార్డులు, వివిధ ధ్రువపత్రాలు పొంది సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతా భావంతో ఉన్నారన్నారు. దొండపూడిలో 466, టి.అర్జాపురంలో 436 సమస్యలను పరిష్కరించారు. ఎంపీపీ పైల రాజు, మండల ప్రత్యేకాధికారి రవికిరణ్, తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీవో వెంకన్నబాబు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, వైస్ ఎంపీపీ మత్స భవానీప్రసాద్, మరువాడ రాజులమ్మ పాల్గొన్నారు.

2,500 మందికి ధ్రువపత్రాలు: ఎమ్మెల్యే గణేష్

మాకవరపాలెం/నర్సీపట్నం: జగనన్న సురక్షలో భాగంగా వలంటీర్లంతా నియోజకవర్గంలో 5,140 ఇళ్లకు వెళ్లి దరఖాస్తులు సేకరించారని, ఈ నేపథ్యంలో 2500 మందికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్నట్టు నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్ తెలిపారు. గిడుతూరు, మాకవరపాలెంలో సోమవారం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. మాకవరపాలెం శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. నర్సీపట్నం మండలం అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో హెచ్.వి.జయరాంతో కలిసి 80 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. తన దృష్టికి రెవెన్యూపరమైన సమస్యలను పరిష్కరిస్తున్నట్లు ఆర్డీవో తెలిపారు. ఎంపీపీలు రుత్తల సత్యనారాయణ, సుర్ల రాజేశ్వరి, ఎంపీడీవోలు జయమాధవి, అరుణశ్రీ, తహసీల్దార్లు అన్నాజీరావు, ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజారావు, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సచివాలయాల కన్వీనరు చిటికెల రమణ, సేనాపతి వెంకటరత్నం, పార్టీ నేతలు పెట్ల భద్రాచలం, హరిబాబు, మూకల బాలకృష్ణ, ఎంపీటీసీ సర్వేశ్వరరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు, సర్పంచ్ శెట్టి శ్రీనివాసరావు, ఈవో రమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు వివక్ష లేకుండా జగనన్న సురక్ష

కె.కోటపాడు: సుదీర్ఘకాలంలో పరిష్కారం కాని సమస్యలతోపాటు అర్హత ఉన్నా వివిధ కారణాలతో సంక్షేమ లబ్ధి చేకూరని వారికి జగనన్న సురక్షతో మేలు చేకూరుతుందని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ అన్నారు. చొడువాడ - 1, 2 సచివాలయాల్లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ జగన్‌మోహన్‌తో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్ పాలనలో వివక్ష అన్నది లేకుండా ప్రజలకు మేలు చేస్తున్నారన్నారు. వివిధ ధ్రువపత్రాలను అర్జీదారులకు అందించారు. ఎంపీడీవో కె.శచీదేవి, తహసీల్దార్ జె.రమేష్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ డి.రమేష్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, మండల సచివాలయాల కన్వీనర్ ఏటుకూరి రాజేష్, సర్పంచ్ దాడి ఎరుకునాయుడు పాల్గొన్నారు.

గొలుగొండ: జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల నూరు శాతం ప్రజలకు న్యాయం కలుగుతుందని నర్సీపట్నం ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు తెలిపారు. పాత కృష్ణదేవిపేట, కొమిర గ్రామాల్లో సోమవారం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. దరఖాస్తు చేసున్న వారికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్‌లు అల్లు రాజుబాబు, పందిరి సత్యంనాయుడు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలకు సత్వర సేవలు

దేవరాపల్లి: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందుతున్నాయని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం అన్నారు. సర్పంచ్ రొంగలి వెంకటరావు అధ్యక్షతన కొత్తపెంటలో జరిగిన క్యాంప్‌లో వారు పాల్గొని 11 రకాల ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. సర్పంచ్ దాడి జగన్ అధ్యక్షతన ఎం. అలమండలో జరిగిన క్యాంప్‌లో ఎంపీపీ పాల్గొని కుల, ఆదాయ తదితర ధ్రువపత్రాలను అందజేశారు. మండల ప్రత్యేకాధికారి వి. రవీంద్రనాథ్, పార్టీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, ములకలాపల్లి సర్పంచ్ గొర్లె అన్నపూర్ణ, ఎంపీటీసీ మజ్జి దేవి, ఎం. అలమండ ఎంపీటీసీ పోతల వెంకటరావు, గొర్లె కొండలరావు, మజ్జి రాజు, కొత్తపెంట, ములకలాపల్లి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి బండారు ప్రసాదరావు, రెడ్డి అప్పారావు ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, తహసీల్దార్ ఎం. లక్ష్మి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కేవీ రమణ, ఎంఎల్‌వో పవన్‌కుమార్ పాల్గొన్నారు.

1,500 కుటుంబాలకు వివిధ సేవలు

నాతవరం: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రెండు పంచాయతీల్లో 1,500 కుటుంబాలకు వివిధ రకాలు సేవలు ఉచితంగా అందించామని తహసీల్దార్ ఎస్.ఎస్.వి. శ్రీనివాస్‌నాయుడు అన్నారు. తన కార్యాలయంలో ఆయన సోమవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో మొదట రోజు జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా చమ్మచింత, మర్రిపాలెం పంచాయతీల్లో 11 రకాల సర్టిఫికెట్లతోపాటు రెవెన్యూ పరమైన సమస్యలను 1,500పైగా పరిష్కరించామన్నారు. ఇదే మాదిరిగా మండల వ్యాప్తంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అనేక సేవలు చేస్తామన్నారు. రైతులను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డిప్యూటీ తహసీల్దార్ చైన్లు, సర్వే డిప్యూటీ తహసీల్దార్ సబ్బవరపు నరేంద్ర, వీఆర్వోలు పాల్గొన్నారు.

చాలా ఆనందంగా ఉంది.



గతంలో కుల ధ్రువీకరణ పత్రానికి చాలా సమయం పట్టేది. నాలుగు రోజుల క్రితం వలంటీర్ వచ్చి అడగ్గా సంబంధిత జెరాక్స్‌లు ఇచ్చాను. సోమవారం సభలో పిలిచి మరీ ధ్రువపత్రాలిచ్చారు. చాలా ఆనందంగా ఉంది.

– మత్స గంగమ్మ, టి.అర్జాపురం

చాలా వేగంగా సర్టిఫికెట్లు ఇచ్చారు.



జగనన్న సురక్షలో తక్షణమే పరిష్కారం అవుతుందని వలంటీర్ చెప్పగా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకోగా సోమవారం సభలో ఇచ్చేశారు. చాలా త్వరగా అయ్యాయి. కార్యక్రమం బాగుంది.

– బొట్టా రిషిత, దొండపూడి

ప్రజలకు ఇబ్బంది లేకుండా అభివృద్ధి

గొలుగొండ: సర్పంచ్ కసిపల్లి బుజ్జి, కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో గొలుగొండ పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో ప్రజలు డ్రైనేజీ, తాగునీటి, వీధి రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. నిధులు బట్టి అభివృద్ధి పనులు నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పంచాయతీ పాలకులు తెలిపారు.

కొవ్వూరు వీఆర్ఏపై ఆర్డీవోకు ఫిర్యాదు

రోలుగుంట: కొవ్వూరు వీఆర్ఏ శీరందాసు ప్రభావతిపై నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో గ్రామస్తులు విడివిడిగా మూడు ఫిర్యాదులు చేశారు. వీఆర్వో బదిలీ కావడంతో తమకు గ్రామంలో వీఆర్ఏ అందుబాటులో ఉండడం లేదని వాపోయారు. ఈ వారంలోనే తహసీల్దార్ కార్యాలయంలో రెండు దఫాలు ఈమె తీరుపై విచారణ చేయాలని ఫిర్యాదు చేశామన్నారు. పండూరి ఈశ్వరరావు, ఎం. నాగేశ్వరరావు, ఎర్రంశెట్టి గోపి, చేపూరి అప్పారావు, ఎం.సత్తిబాబు వేర్వేరుగా ఫిర్యాదులు చేశారు.

కిశోర బాలికలకు ఐరన్ మాత్రల పంపిణీ


కిశోర బాలికలకు ఆరోగ్య సూచనలు అందిస్తున్న వైద్యాధికారి నిర్మల

కె.కోటపాడు: కిశోర బాలికలు వయసుకు తగ్గ బరువుతోపాటు రక్తహీనత బారిన పడకుండా ఉండేందుకు ఆరోగ్య జాగ్రత్తలను పాటించాలని చొడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి నిర్మల తెలిపారు. గొండుపాలెంలో సోమవారం ఫ్యామిలీ డాక్టరు సేవలందించారు. ఇందులో భాగంగా 127 మందిని ఆమె పరీక్షించారు. వీరిలో కిశోర బాలికలకు వైద్య పరీక్షలతోపాటు ఆరోగ్య సూచనలు వివరించారు. ముఖ్యంగా పప్పు దినుసులు, ఆకుకూరలతో కూడిన ఆహారం తీసుకోవాలని తెలిపారు. రక్తహీనత సమస్య ఉన్న కిశోర బాలికలకు ఐరన్ మాత్రలు, సిరప్‌లను అందించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ డి.ఎస్.ఎన్.రాజు, సీహెచ్‌వో సింహాచలం, ఏఎన్ఎం కుమారి పాల్గొన్నారు.

సంక్షేమ లబ్ధితో పేదల ఆర్థిక సమస్యలు దూరం

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు


సీతలబందలో ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు


శరభన్నపాలెం - కాగిత రోడ్డు ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం బూడి

మాడుగుల రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధితో పేదల ఆర్థిక సమస్యలు దూరమై ఆనందంగా జీవనం సాగిస్తున్నారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం అవురువాడ గిరిజన పంచాయతీ శివారు సంగ్యం, సీతబందల, ఎ. వీరనారాయణం, చినగొర్రెగెడ్డ, తుమ్మవానిపాలెం, పెద్దగొర్రెగెడ్డ, కొండవీధి, అనుకూరు, పెద్ద సారాడ, చినసారాడ, కాగిత గ్రామాల్లో ఆయన మండుటెండును సైతం లెక్క చెయ్యకుండా ఇంటింటికీ తిరిగి గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాలుగేళ్లలో అందించిన సంక్షేమ లబ్ధిని వివరించారు. ఈ క్రమంలో కాగిత గ్రామానికి చెందిన రోబ్బా వరలక్ష్మి మాట్లాడుతూ గతంలో ఆస్పత్రికి వెళ్లాలంటే బురద రోడ్డు మీద ఇబ్బందులు పడేవారమని, విశాఖ కేజీహెచ్ నుంచి తన తండ్రి మృతదేహాన్ని గ్రామానికి తీసుకుని రావడానికి ఆపసోపాలు పడ్డామని, ఇప్పుడు రోడ్డు వేయడంతో అటువంటి కష్టాలు తొలగాయని ఆనందం వ్యక్తం చేశారు. పెద్ద గొర్రెగెడ్డ-కొండ వీధి గ్రామాల ప్రజల కోరిక మేరకు వచ్చే ఉగాదికి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. కొండవీధిలో పోతురాజు బాబు దేవాలయానికి విరాళం అందించారు. ఈ గ్రామానికి ద్విచక్రవాహనం మీద ప్రయాణించి చేరుకున్నారు. పంచాయతీలో జలజీవన్ మిషన్ నుంచి రూ.2.7 కోట్లతో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇస్తామన్నారు.

– శరభన్నపాలెం నుంచి కాగిత రహదారి ప్రారంభం

గిరిజన గ్రామాలను అనుసంధానం చేస్తూ రహదారుల నిర్మాణంతోపాటు తాగునీరు సదుపాయం కల్పిస్తున్నట్టు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. వీరనారాయణంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామ సచివాలయ ఆవరణలో కొబ్బరి మొక్కలు నాటారు. రూ.1.85 కోట్లతో శరభన్నపాలెం నుంచి పెదసారాడ, కాగిత మీదుగా మూడు కిలోమీటర్ల 30 మీటర్ల మేర నిర్మించిన రహదారితోపాటు ఎ. వీరనారాయణం పాఠశాలలో నూతన భవనాలను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు ఉరుకూటి అప్పారావు, ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, ఎంపీడీవో మీనాకుమారి, సర్పంచ్ గుప్తేశ్వరి, ఎంపీటీసీ చదల కృష్ణందొర, మాజీ సర్పంచ్ కిముడు త్రిమూర్తులుదొర, సచివాలయ కన్వీనర్ తంటపురెడ్డి బన్నీ, ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు, మండల సచివాలయాల కన్వీనర్ బొమ్మిశెట్టి శ్రీనివాస్, పార్టీ సీనియర్ నేతలు కోరుకొండ చెల్లంనాయుడు, తాళ్లపురెడ్డి రాంబాబు, బొడ్డాపు భాస్కరరావు, కాతా వెంకటరమణ, వివిధ గ్రామాలు సర్పంచ్‌లు ఎడ్ల కళావతి, శోలం రమేష్, వెలగాడ కామలక్ష్మి, తాళ్లపురెడ్డి రాంబాయి రాంబాబు, మండల ఇంజినీరింగ్ అధికారి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్


లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ 15వ వార్డులో సోమవారం ఆయన సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరిగారు. నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధి గురించి వివరించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. వార్డులోని తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఏ పథకం కావాలన్నా వలంటీరుకు తెలియజేస్తే వారే దరఖాస్తు చేస్తారని, లేదా సమీపంలోని వార్డు సచివాలయానికి వెళ్లి తగిన ధ్రువపత్రాలు అందజేస్తే సరిపోతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, పార్టీ పట్టణాధ్యక్షుడు ఏకా శివ, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యురాలు షేక్ రోజా, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు షేక్ ఉన్నీషా బేగం, కర్రి శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ మళ్ల గణేష్, వార్డు నాయకులు రొంగల రామకృష్ణ, గుడివాడ కృష్ణ పాల్గొన్నారు.

అధికారుల డుమ్మాపై నిలదీత

- సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంపై సభ్యుల ఆగ్రహం
- వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం


మాట్లాడుతున్న జెడ్పీటీసీ దొండా రాంబాబు

బుచ్చెయ్యపేట: మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. ఈ సమావేశానికి కొంతమంది అధికారుల డుమ్మా కొట్టడంతోపాటు పలు సమస్యలు పదేపదే చెప్పినా పరిష్కారం చూపకపోవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవికి అనారోగ్యం కారణంగా వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి అధ్యక్షతన సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం జరిగింది. పెదపూడిలో జగనన్న కాలనీలో 81 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేయగా, 45 మంది ఇళ్లు కట్టుకోలేదని సచివాలయ ఇంజినీర్ అసిస్టెంట్ తప్పుడు నివేదిక ఇవ్వడంపై పెదపూడి సర్పంచ్ గోకివాడ వరకృష్ణ మండిపడ్డారు. 45 మందిలో ఇప్పటికే 20 మంది ఇళ్లు పూర్తి చేసుకోగా అధికారుల తప్పుడు రిపోర్టు వల్ల వారికి ఒక్క రూపాయి బిల్లు అందలేదని, మిగిలిన వారు ముందుకొస్తే ఇళ్లు మంజూరు చేయలేదని ఎంపీడీవో సువర్ణరాజు, హౌసింగ్ ఏఈ రామచంద్రావులపై మండిపడ్డాడు. వడ్డాది, తురకలపూడి, బుచ్చెయ్యపేట ప్రభుత్వాస్పత్రుల అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించకపోవడంపై జెడ్పీటీసీ దొండా రాంబాబు, వైస్ ఎంపీపీ లలితా నారాయణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచినీటి ట్యాంకుకు నిధులు మంజూరైనా ఏడాదిగా అధికారులు పట్టించుకోలేదని పోలేపల్లి సర్పంచ్ సీతా బుజ్జి, ట్రాక్టర్లు, ఇతర పనిముట్ల సబ్సిడీ మంజూరు కాలేదని చింతపాక సర్పంచ్ గొలజాన శ్రీను, 15 గ్రామాల్లో 2,300 కోతులను పట్టుకుని అటవీ ప్రాంతానికి తరలించిన వారికి బిల్లులు చెల్లించలేదని, పూర్తిస్థాయిలో వాటిని తరలించాలని బంగారుమెట్ట, పీడీ పాలెం, విజయరామరాజుపేట కోఆపరేటివ్ అధ్యక్షులు సాయం రమేష్, మోటూరి చిన్నంనాయుడు, ఎల్లపు గోవింద సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో మార్కెట్ కమిటీ నిధులతో రైతుల పొలాలకు రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేపడతామని చోడవరం ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు తెలిపారు. కోఆప్షన్ మెంబర్ కె. అచ్చింనాయుడు, అధికారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు


నర్సీపట్నం: షిర్డీ సాయినాథుడిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్


మాడుగుల రూరల్: కె.జె.పురంలో సాయినాథునికి పూజలు చేస్తున్న భక్తులు


రైవాడలో షిర్డీ సాయిబాబాను దర్శించుకుంటున్న డిప్యూటీ సీఎం బూడి సతీమణి రమణమ్మ

నర్సీపట్నం: పవిత్ర గురుపౌర్ణమి వేడుకలు అన్ని ఆలయాల్లోనూ సోమవారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. పట్టణంలో షిర్డీ సాయిబాబా మందిరంలో బాబా విగ్రహానికి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ వేడుకల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధి కర్రి రాంగోపాల్, సభ్యులు, అర్చకులు ఆయన్ను శాలువాతో సత్కరించారు. యరకన్నపాలెం శివసాయి మందిరంలో ఎమ్మెల్యేను ఎంపీపీ సుర్లరాజేశ్వరి, శేఖర్ దంపతులు సత్కరించి జ్ఞాపిక అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, పార్టీ అధ్యక్షుడు ఏకా శివ, సుర్ల సత్యనారాయణ, తమరాన శ్రీనివాసరావు, పాల్గొన్నారు. బలిఘట్టం పాకలపాడు గురుదేవుల ఆశ్రమంలో వేలా మంది భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

చోడవరం: పట్టణంలోని స్వయంభూ విఘ్నేశ్వరాలయం, స్వయంభూ గౌరీశ్వర స్వామి, వేంకటేశ్వర స్వామి, కేశవస్వామి ఆలయాల్లో గురు పౌర్ణమి వేడుకలు కనుల పండువగా జరిగాయి. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు.

మాడుగుల/మాడుగుల రూరల్: మాడుగుల షిర్డీ సాయి మందిరంలో వ్యవస్థాపకుడు మద్దుల సత్యనారాయణ, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, ఆలయ అధ్యక్షురాలు ఉషా ప్రత్యేక పూజలు చేశారు. ఐదుగురు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. కె.జె.పురం కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సాయినాథుని మందిరంలో భక్తులు పూజలు చేశారు.

రోలుగుంట: స్థానిక పాత రామమందిరం వద్ద భక్తులు పూజలు చేశారు. కొండపాలెంలో సాయిబాబా పల్లకి సేవ చేశారు. కుసుర్లపూడిలో ఆలయ నిర్మాణదాత గండి సింహాద్రి అన్నసమారాధన నిర్వహించారు.

దేవరాపల్లి: గురుపౌర్ణమిని పురస్కరించుకుని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక రామాలయంలో భగవాన్ సత్యసాయి సామూహిక వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భగవాన్ సత్యసాయి సేవా సమితి మండల ఇన్‌చార్జి సూర్యం, సమితి కన్వీనర్ శంకరరావు, రవి శంకర్, రమణమూర్తి, రత్నావతి, మహిళా సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు. రైవాడ షిర్డీ సాయిబాబా మందిరంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సతీమణి రమణమ్మ పూజలు చేశారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టరు వరదపురెడ్డి సింహాచలంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, మహిళా అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మ, సీనియర్ నాయకులు అవుగడ్డ రామ్మూర్తినాయుడు, సర్పంచ్ చల్లా లక్ష్మి, మాజీ సర్పంచ్ చల్లా తాతయ్యలు పాల్గొన్నారు.

కె.కోటపాడు: మండలంలోని కె.కోటపాడు, పాతవలస, గుల్లేపల్లి, ఎ.కోడూరు, చొడువాడ గ్రామాల్లో షిర్డీసాయి మందిరాల్లో వేకువ జాము నుంచే భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కె.కోటపాడు షిర్డీ సాయిబాబా మందిరంలో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, శ్రీకాంత్ శ్రీను, వేగి రామారావు, యాళ్ల సాయి, జేగురుపాటి రామ పాపారావు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు.


రోలుగుంట: కొండపాలెంలో స్వామివారికి పూజలు చేసుకుంటున్న భక్తులు